
పిల్లలు

పిల్లల కథలు-1



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పిల్లలకథలు

మొదటి పుస్తకము



ఇది

చెన్నపురి ఎడ్యుకేషనల్ సర్వీసులోఁ జేరియుండిన

మహాకాళి సుబ్రహ్మణ్యము బి.ఏ., యల్.టి.

రచించినది.

ప్రకాశకుఁడు:

మ. సుబ్రహ్మణ్యము బి, ఏ., యల్, టి.

1932

[వెల. 0—4—6

PREFACE.

Several parents have suggested to me the desirability of splitting up my 'Pillala Kathalu' (Children's Story book) into two separate books for the 4th and 5th standards, and it is to meet their wishes that I have published these separate books.

I take this opportunity of thanking the officers of the Educational Department for the encouragement that they have given to my book of stories.

It is hoped that story-telling will be given a very prominent place in the Elementary School-curriculum.

RAJAHMUNDRY,
26th July, 1932.

M. SUBRAHMANYAM.

విషయసూచిక.

పాఠసంఖ్య.	పాఠవిషయము	పుటసంఖ్య.

పిల్లలకథలు

మొదటి పుస్తకము

1. కాలిని నఱికిన శూరుడు.

ఒక గ్రామములో కచ్చేరిచావడియందు గ్రామస్థులు కూర్చుండియుండగా ఒకడు ఒక నఱికిన కాలిని ఈడ్చుకొనుచు పరుగెత్తివచ్చెను. వానిని గ్రామాధికారి చూచి, ఏల ఇట్లు రోజుచు పరుగెత్తివచ్చితివి అనెను. అప్పుడు అతడు "ప్రభూ, నేను యుద్ధమునుండి వచ్చుచున్నాను. నా శత్రువునకు నేను అందకుండుటకు పరుగెత్తివచ్చితిని" అని పలికెను. అందుకు గ్రామాధికారి, "తల నఱకుట శూరుని ధర్మముకాని, కాలిని నఱకుట వీరుని లక్షణముకాదే" అనెను. అప్పుడు శూరుడు, "ఇంతమాత్రము నాకు తెలియక పోలేదు. నేను బుద్ధిహీనుడను అనుకొంటిరా? తలను ఇదివఱకే ఎవ్వరో నఱకుకొని పోయిరి. కనుక నేను కాలిని నఱకుకొని వచ్చితిని" అని బదులు చెప్పెను.

2. ఒక యజమానుడు, తలుపు.

ఒకనాడు ఒక యింటి ఖామందు బయటికి పోవుచు, తన నౌకరిని పిలిచి, "ఇంటితలుపు జాగ్రత్తసుమీ" అని చెప్పి పోయెను. ఆ సేవకుడు తన బంధువుల యింటికి తక్షణము ఒక పర్యాయము వెళ్ళవలసివచ్చినందున ఇంటితలుపును ఊడబెరికి, శిరస్సుమీద ఉంచుకొని బయలుదేరెను. ఆ సమయమున తన యజమానుడు వచ్చుట తటస్థించి "ఇదిఏమి" అని సేవకుని ప్రశ్నించెను. అందుకు వాడు "మీరు ఇంటితలుపు జాగ్రత్త సుమీ అని చెప్పితిరికదా? ఒకసారి మా బంధువుల యింటికి పోవలసి వచ్చినది గాన తలుపును జాగ్రత్తగా నెత్తి మీద పెట్టుకొని పోవుచున్నాను." అని పలికెను. అప్పుడు ఇంటి ఖామందు పకపకనవ్వి, "నాయుత్తరువులోని మాటలను గమనించితివే కాని వాని యభిప్రాయమును గ్రహించలేక పోతివి" అనెను.

3. ఒకలోభి, ఒకయాచకుడు.

టంగుటూరిలో ఒక జమీందారుడు ఉండెను. అతడు చాలలోభి. ఒకనాడు ఒక బిచ్చగాడు అతనిని సమీపించి ఒక పాటపాడెను. అందుకు జమీందారుడు సంతోషించి,

తన గుమాస్తాను పిలిచి, బిచ్చగానికి నూఱురూపాయలు ఇమ్మని అనెను. గుమాస్తా చిత్తము అనిచెప్పి, వెలుపలికి పోయెను. బిచ్చగాడు గుమాస్తాను ఎంత ఆశ్రయించినను అతడు రూపాయలు ఇయ్యలేదు. అప్పుడు యాచకుడు ధనికుని యొద్దకుపోయి ఫిర్యాదుచేసెను. అప్పుడు అతడు యాచకుని చూచి, "నీవు నా కొఱకు ఏ విధముగ కష్టపడి సొమ్ము ఇమ్మనుచున్నావు? నీ పాటవలన నా చెవులకు కొంచెము ఆనందము కలిగినది. కాబట్టి దానికి బదులు నీ చెవులకును కొంచెము మోదము కలుగుటకుగాను నూఱురూపాయలను ఇమ్మనిఅని గుమాస్తాతో చెప్పితిని. బదులుకు బదులు సరిపోయినది. నీవు ఇక పోవచ్చును." అని వచించెను.

4. ఒక హంస, కాకి.

ఉజ్జయినీమార్గమున ఒక రావిచెట్టు కలదు. దాని మీద ఒక హంసయు, కాకియు వసించుచుండెను. ఒకనాడు ఒకవేటకాడు ఎండవేడిమికి తాళలేక వింటిని, అమ్ములను క్రిందబెట్టి, ఆ చెట్టునీడను శయనించుచుండెను. కొంతసేపటికి అతని ముఖముమీద ఎండ పడగా హంస తన ఱెక్కలను చాపి, అతని ముఖముమీద నీడ పడునట్లు చేసెను. అప్పుడు ఆ వ్యాధుడు నోరు తెఱచికొని సుఖముగ నిద్రపోవుచుండెను.

ఇతరుల సుఖమును చూడలేని పక్షి కదా కాకి? అది వ్యాధుని నోట రెట్ట వేసి ఎగిరిపోయెను. వేటకాడు మేలుకొని, హంస యుండుట కని, బాణము వేసి దానిని చంపెను.

5. ఒక నీలితొట్టిలో పడిన నక్క.

ఒకనాడు ఒక అరణ్యములో తిరుగుచు ఒక నక్క ఒక నీలితొట్టిలోనికిజాఱి, చచ్చినట్లు పడియుండెను. నీలితొట్టి యజమానుడు మఱునాడు ఆనక్కనుచూచి, చచ్చినదని భావించి, దానిని దూరముగా పాఱవేసి పోయెను. తరువాత ఆనక్క, నక్కలనుఅన్నిటిని పిలిపించి, "మీరు నానీలివర్ణమును జూడుడు. నన్ను రాజుగ ఉండుమని చెప్పి, నాకు మనవనదేవత ఈనీలిరంగును పూసినది" అని పలికెను. చిత్రము, చిత్రము అని పలికి, నక్కలన్నియు దానిని గౌరవించినవి. కొన్నిదినములలో కేసరి మొదలగు జంతువులు కూడ దానికి నౌకరులు అయ్యెను. అప్పటినుండి ఆనక్క తనస్వజనమునుకూడ అవమానింప మొదలుపెట్టెను. ఈ అవమానమును సహింపక మిగిలిన నక్కలు అన్నియు ఒక యుక్తిని పన్నెను. ఒకనాటి సాయంకాలము సింహము, పులి మున్నగు జంతువులు అన్నియు నక్కచుట్టును చేరియుండగా, నక్కలన్నియు ఊళపెట్టుటకు

ప్రారంభించెను. నీలివర్ణజంబుకముకూడ నక్కజాతిలోనిదికనుక గట్టిగా ఊళపెట్టుటకు ఆరంభించెను. ఇది వినగానే జంతువుల న్నియు రంగువలన మోసపోతిమి కదా అని తలచి నక్కపై బడి, దానిని చంపినవి.

---

6. ఇద్దఱు వ్రాతకాండ్ర భార్యలు.

ఒకగ్రామములో ఇద్దఱు వ్రాతకాండ్రుకలరు. వారిని ఎవ్వరైన ఏమైన వ్రాసిపెట్టుడు అని కోరినయెడల, వారు తల యెత్తక వడిగా వ్రాయుచుందురు. ఇట్టి వ్రాతకాండ్రు ఎచ్చ టను లేరని వారిభార్యలకు చాలగర్వము. ఒకనాడు ఆనువారు అందఱును చేరి వ్రాతవిషయము ముచ్చటించుచుండిరి. అప్పు డు మొదటివ్రాతకాని భార్యలేచి "నాభర్తయొక్క తెలివి మీకేమి తెలియును? ఆయన వ్రాసినది మఱియెవరును చదు వలేరు కదా" అనెను. తోడనే రెండవవానిభార్య, "ఇదియొక గొప్పసంగతి అని చెప్పుచున్నావా? షాబాసు! నాభర్తవ్రాసి నది నాభర్తకూడ చదువలేడే!" అనెను. స్త్రీలు అందఱును కడుపు ఉబ్బునట్లు నవ్విరి.

---

7. ఇద్దరు యాత్రికులు.

ఉత్తరదేశమునుండి దక్షిణదేశయాత్ర చేయువాడు ఒకడును, దక్షిణదేశమునుండి ఉత్తరదేశయాత్ర చేయువాడు ఒకడును, బెజవాడవద్ద కలిసికొనిరి. ఒకడు చూచినవింతలనుమఱియొకనికి వర్ణించుచు, "నేను శాకక్షేత్రము అను గ్రామమునకు పోతిని. అచట విపరీతములగు తోటకూరకాడలు కలవు. ఒక్కొక్కకాడ చుట్టుకొలత డెబ్బదేసి గజములు" అనెను. రెండవవాడు కొంచెముకూడ వెనుదీయక "నేను పాత్రాపురము అను గ్రామమునకు వెళ్ళితిని. అచ్చట ఒక కమ్మరిని చూచితిని. అతడు ఒక ఇనుపబాణలిని సాగగొట్టు చుండెను. దాని చుట్టుకొలత ఎంతఅనుకొంటివి? ముప్పదియయిదు ఆమడలునుమీా! అనెను. ఈ బాణలి ఎందుకు ఉపయోగపడును అని మొదటివాడు ప్రశ్నింపగా, నీవు చూచిన పెద్ద తోటకూరకాడలను ఉడుకబెట్టుటకుపనికివచ్చును." అని రెండవవాడుచిఱునవ్వుతో జవాబు చెప్పెను.

8. ఒక వెఱ్ఱి గొల్లడు.

ఒకనాడు ఒకదాసరి ఒక గొల్లవాని ఇంటికి వెళ్ళి కీర్తనలు పాడెను. ఆ గొల్లవాడు వానిని చూచి వెక్కివెక్కి ఏడ్వ

మొదలు పెట్టెను. దాసరికి ఏమియు తోచక ఎందుకు ఇట్లు ఏడ్చుచున్నావు? అని ప్రశ్నించెను. అందుకు అతడు "నిన్నటి రోజున నామందలో ఒకగొఱ్ఱె నీవలెనే తల ఆడించి పదినిమిషములలో చచ్చిపోయినది. నీవుకూడ త్వరలో మరణింతువే అని నాకు ఏడుపు పొర్లిపొర్లి వచ్చుచున్నది" అనెను. అందుకు దాసరి చిన్నవుచ్చుకొని ఇంటికిపోయెను.

9. కప్పలరాజు.



ఒక చెఱువులో వందలకొలది కప్పలు వసించుచుండెను. వానికి ఒకపెద్దకప్ప రాజుగా ఉండెను. ఒకనాడు ఒకఎద్దు చెఱు

వులో నీరు త్రాగుటకు వచ్చెను. అప్పుడు దాని కాళ్ల క్రిందపడి కొన్ని చిఱుకప్పలు మృతినొందెను. తోడనే తక్కిన కప్పలు తమ రాజునొద్దకుపోయి, "మేము అంత పెద్ద జంతువును చూడలేదు" అని చెప్పినవి. అప్పుడు కప్పలరాజు ఊపిరి బిగబట్టి, పొట్టను ఉబ్బించి, "ఆ జంతువు ఇంతకంటె పెద్దదా?" అని అడిగెను. కప్పపిల్లలు, "రాజా! మీరు ఎంత పెరిగినను దానివెండ్రుకకు సమానముకారు" అని బదులుచెప్పెను. అప్పుడు కప్పలతేడు ఇంకను ఊపిరి బిగబట్టెను. అట్లు బిగబట్టునపుడు ఫెటేలుమని పొట్ట పగిలి, మండూకరాజు చచ్చిపోయెను.

10. నక్కలు, ఏనుగు.

ఒక అరణ్యములోని నక్కలు ఒక ఏనుగును చంపుటకు నిశ్చయించుకొని ఒకముసలినక్కను ఏనుగువద్దకు పంపెను. ఆ నక్క దంతిని సమీపించి "దేవరా, ఈ యడవిలోని నక్కలకురాజు ఎవ్వడును లేడు. మిమ్ములను రాజుగ చేయదలచినారము. మీ సమ్మతిని ఇండు" అని బ్రతిమాలెను. ఆ ఏనుగు చాల సంతోషించి, రాజు అగుటకు ఒప్పుకొనెను. అప్పుడు ఆ నక్క మిగిలిన నక్కలు ఉండు తావునకు కరిని పిలుచుకొని పోయెను. త్రోవలోని బురదలో ఏనుగు దిగబడి

కదలలేకపోయెను. అప్పుడు నక్క చాలజాలిపడినదానివలె దుఃఖించి, తాను ఒకటి తలచిన దైవము ఒకటి తలచును అని పలికి ఊరకుండెను. ఇటు అటు కొంతసేపు కొట్టుకొని గజము ప్రాణము విడిచెను.

11. ఒక బాలుడు, చిలుక.

ఒకనాడు ఒక బాలుడు ఒకచెట్టుమీద ఒక రామచిలుకను చూచెను. చెట్టు ఎక్కి దానిని పట్టుకొని, ఇంటికి తీసికొనిపోయి, పంజరములో ఉంచి దానిని పెంచెను. దానికి మాటలుకూడ నేర్పెను. ఎవరుగాని చిలుకను చూచి, ఏమైన అడిగినయెడల "అందుకు సందేహమా" అని బదులు పలుకును. ఆ బాలుడు ఆ చిలుకను విక్రయింపదలచి బజారునకు తీసికొనిపోయెను. దానివెల ఎంత అని ఒకడు అడిగెను. దాని వెల నూఱురూపాయలు అని బాలుడు చెప్పెను. అప్పుడు దానిని కొనదలచిన వాడు నూఱురూపాయలు నీకు ఇయ్యదగునా అని చిలుకను అడిగెను. అప్పుడు ఆ చిలుక "అందుకు సందేహమా" అని బదులు చెప్పెను. ఆ చిలుకపలుకు మిక్కిలి పొందియుండుటచూచి, ఆ కాపు నూఱురూపాయలు ఇచ్చి చిలుకను ఇంటికి తీసికొనిపోయెను. ఇంటివారు ఏ ప్రశ్నను అడిగినను చిలుక "అందుకు సందేహమా" అనుచుండెను.

కాపు ప్రాణమువిసిగి, "నా కర్మము కాలి ఈ పాడు చిలుకను కొంటిని. నూటయిరూపాయలు దీనికి దండుగ పెట్టితిని" అనెను. అప్పుడు ఆ చిలుక పెద్ద గొంతుతో "అందుకు సందేహమా" అనెను. వ్యర్థముగ సొమ్మును వ్యయముచేసిన దుఃఖమువలన కాపు కృశించి, కొంతకాలమునకు చనిపోయెను.

12. ఇద్దరు స్నేహితులు.

ఒక బీదవాడు అదృష్టమువలన ధనవంతుడు అయ్యెను. అప్పుడు అతనికి మిన్నుమన్ను తెలియలేదు. అతని పూర్వ స్నేహితుడు ఒకడు అతనిని సమీపింపగా, 'నీవు ఎవరు? ఎందుకు వచ్చినావు? ఏమికావలెను? పేరేమి?' అని కసరుకొనెను. అప్పుడు ఆ సఖుడు "నేను నీ ప్రాణస్నేహితుడను. మనము ఇద్దఱము సహపాఠకులము. నీకు నేత్రములు పోయినవి అని విని పరామర్శచేయుటకు వచ్చితిని" అని పలుకుచు, చివుక్కున లేచిపోయెను.

13. ఒక దొంగ.

ఒక రాత్రి ఒక దొంగ ఒక ధనవంతుని గుఱ్ఱపులాయమునకు కన్నము వేసి, గుఱ్ఱమును దొంగిలించుకొనిపోవు సమయమున యజమానుడు లేచివచ్చి, అతనిని పట్టుకొనెను. గుఱ్ఱములను దొంగిలించు పద్ధతులలో శ్రేష్ఠమైనదానిని తెలిపినయెడల నిన్ను విడిచిపెట్టెదను అని అతడు చెప్పెను. అప్పుడు ఆ చోరుడు అశ్వమును సమీపించి, దానికాళ్ళకు ఉండిన బంధములను విప్పి, కళ్లెమును తగిలించి, గుఱ్ఱమును ఎక్కి, 'ఇదే శ్రేష్ఠమైనపద్ధతి' అని అఱచుచు దౌడుతీయించెను.

14. పెండ్లి, పోగులు.

ఒక బీదపిల్లవానికి పిల్లను ఇచ్చుటకు కొందఱు వచ్చిరి. పిల్లవానికి నగలు ఏవియు లేనందున ఎక్కడనుండియో చెవుల పోగులు ఎరువు తెచ్చిపెట్టి, తలదువ్వి, బొట్టుపెట్టి, పురోహితుని దగ్గఱ వానిని కూర్చుండబెట్టిరి. పెండ్లివారు పురోహితుని "ఈతడేనా పెండ్లికొడుకు" అని అడిగిరి. అందుకు పురోహితుడు, "పెండ్లికొడుకు ఇతడే కాని, పోగులు ఇతనివి కావు" అనెను. వచ్చినవారు వచ్చినట్లే వెడలిపోయిరి. బాలునితల్లి

దండ్రులు పురోహితుని నిందించి, అట్టి తెలివితక్కువమాటలు ఇకముందు చెప్పవద్దని కోరిరి.

కొన్నాళ్ళకు మఱికొందఱు వచ్చి, "ఈతడేనా పెండ్లి కొడుకు" అని అడిగిరి. అప్పుడు పురోహితుడు "పెండ్లికొడుకు ఇతడే, పోగులుకూడ ఇతనివే; తప్పక ఇతనివే" అని గట్టిగా అఱచెను. పోగులుకూడ బాలునికి లేవని తలచి, ఈ పెండ్లి వారుకూడ వెళ్లిపోయిరి.

15. లోభులగు అన్నదమ్ములు.

లోభులగు ఇద్దఱు అన్నదమ్ములు తల్లికి ఉత్తరక్రియలు చేయునపుడు గోదానము ఇయ్యవలసి యుండెను. అప్పుడు అన్న, తమ్ముని అవతలకు పిలిచి, మొన్న మందలో తప్పి పోయిన ఆవును ధారపోయుదమా అని అడిగెను. అందుకు తమ్ముడు, తప్పిపోయిన ఆవును వెదకినయెడల అది దొరక వచ్చును. కాబట్టి దాని నిచ్చుట నా మతము కాదు. గతసం వత్సరము దొమ్మతగిలి చనిపోయిన గోవును ధారపోయుదము అని పలికెను.

16. దురాశగల నక్క.

ఒకనాడు ఒక వేటకాడు ఒక అరణ్యమునకు పోయెను. అచ్చట ఒక లేడిని చూచి వాడు దానిని బాణముచే చంపెను. తరువాత ఒక పుట్టచాటున ఒక అడవిపంది అతని కంటబడెను. దానిని కూడ శరప్రయోగమున చంపెను. అంతలో ఒక సర్పము పుట్టనుండి వెలువడి వానిని కఱచెను. తన ఖడ్గముతో దానిని వేటకాడు నఱకెను కాని, దాని విషమువలన వాడు త్వరలో మృతినొందెను.

ఆ సమయమునందు ఒకనక్క ఆదారిని పోవుచు, చచ్చి పడియున్న లేడిని, పందిని, పామును, మనుష్యుని,చూచి మిగుల సంతోషించి, తనకు కొన్ని నెలలవఱకు ఆహారము దొరకినది అని తలచెను. ప్రక్కను పడియున్న బాణమును చూచి, “దీనినరము ఈ దినమునకు చాలును.” అని నిశ్చయించి, దానిని కొఱకెను. అప్పుడు పట్టుతప్పి, ఎక్కుపెట్టియున్న బాణము పైకి ఎగిరి, జంబుకము హృదయమునందు నాటు కొనెను. దానివలన, పాపము! ఆ జిత్తులమారి నక్క కాలధర్మము నొందెను.

17. బెబ్బెబ్బే.

ఒక గ్రామములో ఒకవర్తకుడు ఉండెను. వాడు పొందిన లాభము ఒకచోట దాచిపెట్టి, వర్తకములో నష్టము వచ్చినది అని బాకీఉన్నవారందఱితో చెప్పుచుండెను. వారు ఊరుకొనక అతనిని బాధింపదొడగిరి. వారిలో ఒకడు వర్తకునియొద్దకు వచ్చి, నాసొమ్ము నాకు ఇచ్చివేయుము. ఈగండము తప్పుటకు ఒక ఉపాయము చెప్పెదను. ఎవరైనను వచ్చి సొమ్ము అడిగిన యెడల బెబ్బెబ్బే అని అనుము, అని బోధించెను. అతడు అదే ప్రకారము చేయుచు వచ్చినందున అతనికి పిచ్చిపట్టినది అని తలచి అందఱును తమకు రావలసిన సొమ్మునకు నీళ్ళు వదలుకొనిరి. తర్వాత పైయుక్తి చెప్పినవాడు వచ్చి "నాసొమ్ము నాకు ఇమ్ము" అనెను. అప్పుడుకూడ వర్తకుడు బెబ్బెబ్బే అనెను. అతడు "ఏమి వర్తకుడా! ఉపాయము చెప్పి గండము తప్పించిన నాకుకూడ బెబ్బెబ్బేనా? అనెను. ఆవర్తకుడు "నీకును బెబ్బెబ్బే, నీతాతకును బెబ్బెబ్బే" అని జవాబు చెప్పెను.

18. ఒక ప్రభువు, బానిస.

రావూరు అను గ్రామములో ఒక ప్రభువు ఉండెను. అతనికి ఒక బానిసఉండెను. అతడు కొన్నిసంవత్సరములు చక్కగా పనిచేసి, ఒకనాడు కొంతసొమ్ముతో పాఱిపోయెను. కొన్ని దినములు తరువాత ఆప్రభువు వేఱుగ్రామమునందు తనబానిసను పట్టుకొని, వీడు నా బానిసగనుండి నాసొమ్మును ఎత్తుకొని పోయెను" అని ఫిర్యాదుచేసెను. 'వీడు నాబానిసగ నుండి నా సొమ్మును ఎత్తుకొని పోయెను' అని బానిస బదులు ఫిర్యాదుచేసెను. ఇద్దఱికిని సాక్షులు లేరు. అంతట న్యాయాధి కారి వారిని ఒక కిటికీయొద్ద నిలువ బెట్టించి, మొదలను ముందుకు చాపుమని ఉత్తరువు చేసెను. తలారిని పిలిచి వీరిలో బానిస తలను క్షణములో నఱకవలసినదని ఆజ్ఞాపించెను. అప్పుడు ప్రభువు తనతలను కదల్పలేదు. బానిస మాత్రము భయపడి తనతలను వెనుకకు లాగుకొనెను. దీనివలన న్యాయాధికారి బానిస ఎవడో కనుగొని వానిని ప్రభువునకు శిక్షకొఱకు ఒప్పగించెను.

19. ఒక బ్రాహ్మణుడు, అతని భార్య, ముంగిస

ఒకానొక గ్రామములో ఒకానొక దంపతులు తమకు చాలకాలము సంతానము లేనందున ఒక ముంగిసను పెంచుకొనుచుండిరి. కొన్నాళ్ళకు వారికి ఒక పుత్రుడు కలిగెను.

ఒకనాడు బ్రాహ్మణి నదికి స్నానమునకు వెళ్ళెను. రాజుగారు వర్తమానమంపినందున బ్రాహ్మణుడు బిడ్డవండుకొన్న ఉయ్యాలదగ్గఱ ముంగిసను కావలి ఉంచి నగరునకు వెళ్ళెను. కొంతసేపటిలో ఒకపాము కనబడెను. అప్పుడు ఆముంగి సర్పమును కొఱికివేసి, యజమానునికొఱకు ఎదురు చూచుచు వీధిలో నిలుచుండెను. బ్రాహ్మణుడు ఇంటికివచ్చి రక్తముతో ఎఱ్ఱగనుండిన ముంగిసనోటిని చూచి, తనబిడ్డను ముంగిస చంపినదని తలచి, ఒకకఱ్ఱతో దానిని చంపివేసెను.

లోపలికి పోయిచూడగా, బిడ్డ సుఖముగ పరుండియుండెను. అతడు చచ్చిపడియున్న పామునుకూడ చూచెను. తాను చేసినపనికి మిక్కిలి వగచుచుండగా అతనిభార్య నదినుండివచ్చి జరిగిన సంగతి తెలిసికొని, కోపమువలన గలిగిన హానికి చాల దుఃఖించెను.

20. ఒక ముసలిది, ఒక బాలుడు.

ఒక ముసలిదాని దొడ్డిలో ఒక కొబ్బరిచెట్టు ఉండెను. ఒక కొబ్బరికాయను తినవలెనని ముసలిదానికి కోరిక కలిగెను. త్రోవలో పోవు ఒక బాలునిచూచి, "నాయనా, నాకు కొబ్బరి తినవలెనని ఆశ కలదు. నాదొడ్డిలోని చెట్టు ఎక్కి, నాకు ఒక కాయను కోసి ఇమ్ము. నీకు పుణ్యమువచ్చును" అని చెప్పెను. ఆబాలుడు అందుకు సమ్మతించి, చెట్టెక్కి, అయిదుకాయలు కోసెను. ఇన్నికాయలు ఎందుకు కోసితివి, అని ముసలిది అడిగెను. అందుకు పిల్లవాడు, "నేను చాల కాయలు కోయలేదవ్వా. నేను ఎక్కినందులకు ఒకకాయ; కోసినందుకు ఒకకాయ; దిగినందుకు ఒకకాయ; నాకు ఒక కాయ; నీకు ఒకకాయ. నీకు అక్కఱలేనియెడల నీకాయను కూడ నాకు ఇమ్ము; కమ్మగ తిందును" అని బదులుచెప్పి, కాయలతో పరుగెత్తెను.

---

21. ఇద్దఱుభార్యల మగడు.

ఒకనికి ఇద్దఱు భార్యలు. ఒకతె ముసలిది; ఒకతె పడుచుది. మగనితల నెఱియుచుండుట చూచి పడుచుభార్య తెల్ల వెండ్రుకలను ఒక్కొక్కటిగ లాగివేయుచుండెను. తనకంటె

మగడు చిన్నవాడు అని తలచి, నలుగురు నవ్వుదురని ముసలి భార్య నల్లవెంట్రుకలను ఒక్కటొక్కటిగ పెఱికివేయుచుండెను. ఇట్లు కొన్ని దినములలో మగడు బట్టతలవాడు అయ్యెను. పాపము!

22. అధర్మపురపు న్యాయాధిపతి.

ఒకడు రామేశ్వరయాత్రకు పోవుచు అధర్మపురమునకు వచ్చునప్పటికి తాను తెచ్చిన బియ్యము అయిపోగా బజారుకు పోయి, రూపాయకు 12 కుంచముల బియ్యము వంతున ధర ఏర్పాటు చేసికొని, పదిరూపాయలు వర్తకునికి ఇచ్చెను. అతడు కుంచమును బోర్లించి కొలుచుటకు ప్రారంభించెను. 'ఇది ఏమి?' అని అడుగగా, 'ఇది ఇంతే' అని సెట్టి చెప్పెను. అప్పాంథుడు న్యాయసభలో ఫిర్యాదు చేసెను. కుంచమును తిరుగవేసి కొలువుమని బేరము చేసినపుడు అడిగితివా, అని న్యాయాధిపతి అడిగెను. లేదు అని బాటసారి చెప్పెను. తిరుగవేసి కొలుచుటకు సెట్టి యిష్టపడలేదు. బోర్లవేసి కొలుచుటకు యాత్రికుడు అంగీకరింపడు; కావున అడ్డముగ పెట్టికొలువుమని అధర్మపురపు న్యాయాధిపతి తీర్పుచెప్పెను.

23. సంధ్యావందనము మఱచిన బాలుడు.

సంధ్యావందనము మఱచిపోయిన బాలుడు ఒకడు మరల దానిని నేర్చుకొనవలె ననెడి కోరికతో తన తండ్రిని సమీపించి, 'నాన్నగారూ! నాకు సంధ్యావందనము నేర్పండి' అని బ్రతిమాలెను. తండ్రికి కోపమువచ్చి, 'ఓరీ, విధవా, నాలుగు సంవత్సరములకు మునుపు నేర్చుకొనిన సంధ్యావందనము నీకు జ్ఞప్తిలేనప్పుడు నలువది సంవత్సరములక్రిందట నేర్చుకొన్నది నాకు ఎట్లు జ్ఞాపకముండును?' అని కొమారుని మందలించెను.

24. ఒక పులి, ఒక ఆవు.

ఒక గోవు అడవిలో మేయుచుండగా ఒకపులి దానిని పట్టుకొనెను. అప్పుడు ఆగోవు వ్యాఘ్రముతో, 'నాకు ఒక కొమారుడు కలడు. నేను ఇంటికి పోయి వానికి కడుపునిండ పాలిచ్చి, శీఘ్రముగ వచ్చెదను' అని చెప్పెను. తుదకు పులి యొక్క సమ్మతిని పొంది, గోవు ఇంటికి పోయెను.

ఆగోవు తనకొడుకును చూచి, జరిగిన సంగతి వినిపించి నేర్పవలసిన బుద్ధులను నేర్పి, కడుశీఘ్రముగ వ్యాఘ్రసమీపమును చేరెను. ఆవుయొక్క సత్యసంధతకు పులి అద్భుత

పడెను. దానిని చంపుటకు ఎంతమాత్రము ఇష్టపడలేదు. నీ సత్యనిరతికి మెచ్చితిని. నీవు నీకుమారునితో సుఖంబున నుండుము.' అని చెప్పి పంపివేసెను.

తల్లి ఇంటికి తిరిగివచ్చినప్పుడు బిడ్డయొక్క ఆనందము నకు మేరలేకుండెను.

25. ఒకడోలు, మద్దెల.

ఒకనాడు ఒక మేళగాడు దాహము తీర్చుకొనుటకై వెళ్ళుచు తనమద్దెలను ఒకరి యింటిరోటిమీద ఉంచిపోయెను. అప్పుడు డోలు మద్దెలతో ఇట్లుఅనెను. "ఓమృదంగరాజమా! నా బాధ ఎవరితో చెప్పను? పిండికొట్టుటకును, వడ్లుదంపుటకు ను, పచ్చళ్ళు రుబ్బుటకును, ఇంకను వేనవేలు పనులకు అర్ధరాత్రివఱకు నన్ను జనులు బాధించుచుందురు." అందుకు మద్దెల ఇట్లువలికెను. "నీబాధ ఒకబాధా? ఉక్కుతుండువలె ఉన్నావు. నాశరీరము చూడు. కొయ్యముక్కలతోను, ఎండిన తోలుతోను, చేయబడినది. నిన్ను ఒకవైపునమాత్రము కొట్టుదురు. నన్ను రెండువైపులను బాదుచుందురు. నీకు రాత్రులందు కొంత విశ్రాంతికలదు. నన్ను రేయుంబవళ్ళు మోదుచుందురు. తన్నులు తినలేక ఎప్పుడును తెగమూల్గు

చుందును. ఇదిగో! నా పాలిటి యముడు వచ్చుచున్నాడు. నాకు సెలవు ఇమ్ము." అంతలో మద్దెలవాడు వచ్చి మద్దెలను మెడకు తగిలించుకొని పోయెను.

26. తాబేలు—కొంగ.

ఒక చెఱువులో ఒక తాబేలును, రెండు కొంగలును కలిసి వసించుచుండెను. ఒకనాడు చేపలుపట్టువాండ్రు వచ్చి, చెఱువులోని చేపలను మఱుచటిదినము పట్టుకొనుటకు నిశ్చ యించిరి. ఈమాటలు వినగానే కూర్మము చాల భయపడి, తన స్నేహితులైన కొంగలను చూచి, "నన్ను మీరు రక్షింప వలెను. రేపటివఱకు నేను ఇచ్చట నున్న యెడల నన్ను చేపల వాండ్రు పట్టుకొనిపోదురు. మీరు ఇద్దఱును నోటితో ఒక కఱ్ఱను కఱచి పట్టుకొనుడు. నేను ఆకఱ్ఱ మధ్యభాగమును నోటితో పట్టుకొందును. మీరు ఆకఱ్ఱతో వేఱు చెఱువునకు ఎగిరినపక్షమున నా ప్రాణము దక్కును" అని చెప్పెను. ఆప్ర కారము మూడును బయలుదేఱినవి. కొంతదూరము పోవు నప్పటికి క్రిందనున్న జనులు చప్పట్లు కొట్టిరి. వారిలో ఒకడు, 'ఇప్పుడు తాబేలు నోరు తెఱచినయెడల బాగుండును' అనెను. ఈపలుకు విని, తాబేలు కోపముతో, 'నేను తెలివిమాలిన

దానినా నోరు తెఱచుటకు!' అనెను. ఈపలుకుతో తాబేలు క్రిందపడి చనిపోయెను. స్నేహితుడు మరణించినందుకు కొంగలు చాల దుఃఖించెను.

27. ఒక సింహము, కుందేలు.

ఒక అడవిలో ఒక క్రూరమైన సింహము నివసించు చుండెను. దాని ఆహారమునకై ప్రతిదినము ఒక మృగమును అది చంపుచుండెను. ఒకనాడు ఒక కుందేలువంతు వచ్చెను. అది తన్ను రక్షించుకొనుటకు ఒక యుక్తిని పన్నెను.

కుందేలు తనవంతు వచ్చినరోజున చాల ఆలస్యముగ సింహమువద్దకు వెళ్లెను. ఇంత ఆలస్యము ఎందుకు అయినది అని మృగేంద్రము కోపముతో అడిగెను. అప్పుడు కుందేలు ఇట్లు చెప్పెను. "స్వామీ! నేను వచ్చుచుండగా నాత్రోవలో ఒక సింహము కనబడి, ఈవనమున తానే మృగరాజు అని పలికి, నన్ను అడ్డగించెను. నేను తిరిగి వచ్చెదనని చెప్పి, బ్రతిమాలి తప్పించుకొని వచ్చితిని" అని మాఱుపలికెను. ఆక్రొత్త సింహమును జూపుమని ప్రాతసింహము కోరెను. అప్పుడు కుందేలు దానిని ఒక లోతైన నూతిసమీపమునకు తీసికొని పోయి, తొంగిచూడుము అనెను. ఆసింహము తన ప్రతిబింబ

మును రెండవసింహముగ తలచి, ఆగ్రహముతో బావిలోనికి దుమికెను; కొంతసేపటికి అది మృతినొందెను. కుందేటి ఉపాయమునకు వనములోని మెకములు అన్నియు సంతోషించెను.

28. బ్రాహ్మణుడు, నలుగురుదొంగలు.

ఒక బ్రాహ్మణుడు యజ్ఞముచేయుటకు ఒకనల్లమేకను సంపాదించి, దానిని ఇంటికి కొనిపోవుచుండెను. దానిని దొంగిలింపనెంచి నలుగురు దొంగలు త్రోవలో కూర్చుండిరి. మొదటివాడు బ్రాహ్మణుని చూచి, అయ్యా, బ్రాహ్మణులైన మీరు కుక్కను కొనిపోవుచున్నారేమి అని అడిగెను. కొంతదూరము పోయిన తర్వాత రెండవవాడు ఎదురై, 'మీరు కుక్కను కొనిపోవుటయేకాక వెఱ్ఱికుక్కను కొనిపోవుచున్నారే?' అనెను. ఇద్దఱును ఒక్కవిధముగ జెప్పుట వలన తాను కొనిపోవునది కుక్క అయియుండునను సందేహము కలిగెను. మఱికొంతదూరము వెళ్ళినపిమ్మట మూడవదొంగ కనబడి, "ఏమయ్యా! మనుష్యులను కఱచి చంపుటకా ఈపిచ్చికుక్కను తీసికొనిపోవుచున్నావు?' అనెను. ఇప్పటికి తాను కొనిపోవునది వెఱ్ఱికుక్క అని నిశ్చయించి, దానిమెడనున్న త్రాటిని విప్పివేసెను. ఇంతలో నాలుగవదొంగ,

"ఏమయ్యా! బాటసారులను కఱచుటకా దీనిత్రాటిని విప్పితివి! ఈవెఱ్ఱికుక్కను ఆచెట్టునకు కట్టిపొమ్ము. అప్పుడు ఉపకారము చేసినవాడవు అగుదువు' అనెను. ఆ తెలివి తక్కువ బావనయ్య ఆదొంగ చెప్పినట్లు చేసెను. తర్వాత నలుగురుదొంగలును వచ్చి, ఆభాగమును తమ గ్రామమునకు తీసికొని పోయిరి.

29: కూతునికై అల్లుని వెదకుట.

ఒక బొఱియలో ఒక తల్లి యెలుక తనపిల్లతో నివసించుచుండెను. పిల్ల పెద్దది కాగానే మంచిమగనిని చూడుమని తల్లి యెలుక ఒకముసలి యెలుకతో చెప్పెను. సూర్యుడు చక్కని వాడు. అతనికిచ్చి పెండ్లిచేయుము అని ముసలిది చెప్పెను. తల్లియెలుక సూర్యునిదగ్గఱకు పోయి తనపిల్లను పెండ్లియాడుమని వేడుకొనెను. నన్ను మేఘము నిమిషములో ఆవరించును. అది నాకంటె బలముకలది. దానికి నీబిడ్డను ఇమ్ము అని సూర్యుడు చెప్పెను. మేఘమును ప్రార్థింపగా గాలి నాకంటె గొప్పది అని మేఘము జవాబు ఇచ్చెను. పిదప తల్లియెలుక గాలిని

బ్రతిమాలెను. నాకంటె గోడ గట్టిది అని గాలి చెప్పెను. అప్పుడు తల్లియెలుక గోడను ప్రార్థించెను. నాకంటె చిట్టెలుక గట్టిది. నన్ను అది సులభముగ త్రవ్వివేయును అని గోడ పలికెను. అప్పుడు తల్లియెలుక మనకులములోనివారే గట్టి వారు. ఇతరులకొఱకు ఆశపడుట వెఱ్ఱితనము అని తలచి ఒక చిట్టెలుకను వరునిగ నిశ్చయించి వివాహకార్యమును బాగుగ జరిపించెను.

30. పిల్లికి గంట కట్టుట.

ఒక దినము ఎలుకలు అన్నియు సభచేసి పాడుపిల్లి నుండి తప్పించుకొను ఉపాయమును గుఱించి చర్చ చేసినవి. చిట్టచివరకు పిల్లిమెడలో గంట కట్టుటకు తీర్మానము చేసినవి. అప్పుడు ఒక ముసలి ఎలుక లేచి మీ తీర్మానము బాగుగ నున్నది. కాని, పిల్లిని పట్టుకొనువారు ఎవరు? దాని మెడకు గంట కట్టువారు ఎవరు? వారు లేచి నిలువుడు, అని పలికెను. అప్పుడు ఎలుకలు అన్నియు కుక్కిన పేలవలె మెదలకుండెను.

31. తోకలేని నక్క.

ఒక నక్క మిగిలిన మెకములతో పోరాడునపుడు అవి దానితోకను పీకివేసెను. ఆ తోకలేని జంబుకము తన అంద వికారమును గూర్చి చింతించి, మిగిలిన నక్కలను పిలిపించి, ఇట్లు సంభాషించెను. తోక నడచునప్పుడు కాళ్ళకు అడ్డపడు చుండును. ఎవరుగాని తోకను పట్టుకొనినయెడల పాఱిపోవు టకు వీలుండదు. నేల మఱికిగ ఉండినచో తోకవలన దేహ మంతయు మలినము అగును. తోకలేకుండుటచే నేను ఎంత అందముగ ఉన్నానో మీరు చూచితిరా ? కావున మీరు అందఱు నామాటవిని మీతోకలను పీకివేసికొనుడు. అప్పుడు ఒక నక్క లేచి, చాలు, చాలు, నీ ప్రసంగము. నీవు ఎంత అందముగ ఉన్నానో మాకు బాగుగ తెలియును. నీతోక తెగినది గనుక మమ్ములను కూడ తోకలను పీకివేసికొనుము అని చెప్పుచున్నావు అని పలికెను. తోకతెగిన నక్క తల వంచుకొని దూరమునకు పాఱిపోయెను.

32. వేపచెట్టు, తుంగ.

ఒక నదియొడ్డున ఒక వేపచెట్టును, తుంగయు పెరుగు చుండెను. గాలి వీచినపుడెల్లను తుంగ వంగుచు, గాలి తగ్గి

నపుడు తిరిగి పైకి లేచుచుండెను. వేపచెట్టు తుంగను చూచి "వంగను లేవను, వంగను లేనను బాధపడుచున్నావు. నీ గతికి నాకు చింత కలుగుచున్నది" అని ఎగతాళి చేయుచుండెను. అందుకు తుంగ "నీవు గర్వింపవలసిన పనిలేదు. నేను వంగినను తిరిగి లేచుచుందును. నాకు ప్రాణహాని కలుగదు. నీవు వంగిన పక్షమున తిరిగి లేచుట తటస్థింపదు" అని బదులు చెప్పెను.

కొన్ని దినములకు పెనుగాలివీచి, వేపచెట్టు వేళ్ళతో పెల్లగింపబడి నేలమీద బడెను. అప్పుడు వేపచెట్టు మిక్కిలి విచారమును పొంది తుంగతో "నీవు పలికినది సత్యము. నీ కున్న తెలివి నాకు లేదు. గర్వముతో నిన్ను పరిహాసించినందులకు క్షమింపుము" అని వినయముతో పల్కెను.

33. పక్షి, కోతి.

ఒక చెట్టుమీద ఒకపక్షి వసించుచుండెను. ఒకనాటి రాత్రి లోకము అంతయు ముంచివేయునట్లు వర్షముకురియుచు ఉండెను. చెట్టుక్రిందనున్న ఒకపక్షి కోతిని చూచి, జాలిచెంది, చెట్టుపైకివచ్చి కొమ్మల సందున నుండుమని చెప్పెను. కోతి సుఖముగ చెట్టెక్కి కూర్చుండెను.

కొంతసేపు అయినపిమ్మట పక్షి కోతిని చూచి, „నీకు గూడు కట్టుకొనుట తెలియదు కదా! కాబట్టి, నీవు వర్షమునకును శీతమునకును బాధపడుచుందువు. మేము పక్షులము అయినను, గూండ్లు కట్టుకొని, పిల్లలను కాపాడుకొనుచు, సుఖముగ ఉందుము” అని గర్వముతో పలికెను. ఈ మాటల వలన వానరమునకు ఆగ్రహముగలిగి “నీవెంత? నీగూడెంత? అని పలికి, గూటినిపీకి పాఱవేసెను. గూడు క్రిందపడిపోయి, దానిలోని గ్రుడ్లు అన్నియు చితికిపోయెను.

34. అరుంధతీ నక్షత్రము.

పెండ్లిఅయిన తరువాత పురోహితుడు ఒకకాపు పెండ్లికొడుకును వెలుపలికి పిలుచుకొని వెళ్ళి, అదిగో అరుంధతి, ఇదిగో అరుంధతి, అని ఎన్నిసార్లు చూపినను, ఆ నక్షత్రము కనబడలేదు. పెండ్లికొడుకునకు ప్రాణము విసిగి “అరుంధతీ నక్షత్రములేదుగాని, అఱువది వరహాల అప్పు కనబడుచున్నది. ఎంతసేపు ఇక్కడ నిలువవలెను? ఇక లోపలకుపోదము, రండు” అని పురోహితునితో పలికెను.

35. ఒక ఫిర్యాదు.

ఒక సాహేబు ఒక బ్రాహ్మణునికి ఒక వజ్రము ఇచ్చినట్లును, దానిని బ్రాహ్మణుడు తిరిగి ఇయ్యనట్లును ఫిర్యాదు తెచ్చెను. ఒక మంగలి, ఒక చాకలి, ఒకవాద్యగాడు, ఈ ముగ్గురును సాక్ష్యమిచ్చిరి. న్యాయాధిపతి ముగ్గురు సాక్షులను మూడు వేర్వేఱు గదులలో కూర్చుండబెట్టి, ఒక్కొకరికి కొంచెము బంకమట్టినిచ్చి, ఆమట్టితో వజ్రముయొక్క రూపమును చేయుమనెను. మంగలి సానరాయువలెను, చాకలి చాకలి బానవలెను, వాద్యగాడు మద్దెలవలెను చేసిరి. ఈరూపములవలన నిజమును న్యాయాధిపతి గుర్తెఱిగి వ్యాజ్యమును కొట్టివేసెను.

36. ఒక మూఢ వితంతువు.

ఒక మూఢ వితంతువు క్షౌరము చేసికొనుటకు మంగలి కనబడకపోవుటచే మఱియొక స్త్రీతో ఇట్లు అనెను. 'మగడు లేని స్త్రీ బ్రతుకు దిక్కుమాలిన బ్రతుకుసుమా! నా మగడు బ్రతికియుండినయెడల మంగలినైన పిలిచిపెట్టునుకదా!' అనెను. అందుకు ఆస్త్రీ "ఓసీ, మూఢురాలా! నీమగడు బ్రతికిఉండిన,

నీకు మంగలితో పనియేమున్నది?" అని అడిగెను. అప్పుడు ఆ విధవ తల వంచుకొనెను.

37. ఒక యాచకుడు, ఒక లోభి.

ఒక భిక్షుకుడు ఒక లోభియొద్దకుపోయి, నేను బీద వాడను. నాకు కొంచెము సొమ్మిచ్చి బ్రతికించవలసినది అనెను. అందుకు ఆలోభి యాచకుని చేతులు పట్టుకొని నీ బీదతనము నకు నేను చాల విచారపడుచున్నాను. ఏమి చేయగలను? సొమ్ము ఇయ్యవలసినది అని కోరక మఱిదేనినైన కోరుము. నీకోరికను తప్పక నెఱవేర్చెదను అని బదులు చెప్పి పంపి వేసెను.

38. ఒక వృద్ధబోధకుడు, ఒకయువకుడు.

ఒక మసీదునందు ఒక వృద్ధబోధకుడు మతవిషయము లను బోధించుచుండగా ఒక యువకుడు నేత్రములనుండి కన్నీళ్లను బొటబొట కార్చుచుండెను. తాను చెప్పిన విషయముల వలన మనస్సు కరగి దుఃఖపడుచున్నాడు అని బోధకుడు తల

చెను. బోధన ముగిసినపిదప శ్రోతలు అందఱును ఆ పడుచు . వానిని దుఃఖకారణము అడిగిరి. అందుకు , మున్నటివఱకు బ్రతికియుండిన నా మేకకు బోధకునికి ఉండినట్లు ఒక గడ్డము ఉండెను. బోధకుడు మాటలాడునపుడు ఇటునటు కదలుచుండిన గడ్డమును చూచుటతోడనే నా మేక జ్ఞప్తికివచ్చి దాని మరణమునకు దుఃఖించుచుంటిని. ' అని బదులు చెప్పెను.

39. గ్రుడ్డివాండ్రు, ఏనుగు.

ఒక పట్టణమునందు నలుగురు గ్రుడ్డివాండ్రు ఏనుగును చూడగోరి, తమ కోరికను ఒక మావటివానికి తెలిపిరి. అప్పుడు అతడు ఒక ఏనుగును తెచ్చి వారి యెదుట పెట్టెను. కాలు పట్టిచూచినవాడు తోలువలె ఏనుగు ఉన్నదనియు, తొండము చూచినవాడు రోకలివలె నున్నదనియు, చెవిపట్టి చూచిన వాడు చేటవలె నున్నదనియు, తోకపట్టిచూచినవాడు చీపురు వలె ఉన్నదనియు చెప్పిరి. ఇటులనే లోకుల యభిప్రాయములు అసంపూర్ణముగ ఉండునని మనము గ్రహించవలెను.

40. తెలికలవాడు, తార్కికుడు.

ఒక తెలికలవాడు నూనెగానుగ ఆడుచుండగా తర్కశాస్త్రము చదివిన పండితుడు వానియింటికిపోయెను. నూనెను కొని బయటికి వచ్చునపుడు, 'ఓరీ! ఈఎద్దుమెడకు ఏల గంట కట్టితివి? అని అడిగెను. అందుకు గానుగవాడు, 'అయ్యా నేను ఇంటిలో పనిచేసికొనుచు గానుగతోలుచుందును. గంటచప్పుడు వినునప్పుడు ఎద్దు తిరుగుచున్నదని నాకు గుఱుతు.' అనెను. "ఎద్దు నిలబడి తలను త్రిప్పినయెడల నీవు మోసపడిపోవా?" అని ప్రశ్నించెను. అప్పుడు తెలికలవాడు "స్వామీ, నాఎద్దు తర్కము చదివి యుండలేదు." అని బదులుచెప్పెను. తార్కికుడు నవ్వుచు తన యింటికి పోయెను.

41. ఒక లేకరి.

ఒక పల్లెటూరివాడు ఒకలేఖకునియొద్దకు పోయి తనకొక జాబును వ్రాసిపెట్టుము అని కోరెను. తనకాలు నొప్పిగ ఉండినందున జాబు వ్రాసిపెట్టజాలను అని లేఖకుడు చెప్పెను. అప్పుడు ఆపల్లెటూరివాడు లేఖకునితో " నీవు ఎచ్చటకు పోవ వలసిన పనిలేదు. కూర్చుండియే యీ త్తరమును వ్రాసిపెట్టుము."

అని బ్రతిమాలెను. అందులకు ఆ లేఖరి "నీవు చెప్పినది నిజమై యుండవచ్చును గాని, నేను వ్రాసిన దానిని నేనే చదువవలయును. ఇతరులు చదువజాలరు. నా కాలు నొప్పిగా నున్నందున నేను వ్రాసినజాబును చదువుటకు నేను రాజాలను కాబట్టి ఉత్తరమును వ్రాయుటకు వీలులేదు అని చెప్పితిని. క్షమింపవలెను" అని బదులు చెప్పెను.

42. ఒక కాపుస్త్రీ, కోడి.

ఒక కాపుస్త్రీయొద్ద ఒక కోడి ఉండెను. అది దినమునకు ఒక గ్రుడ్డు పెట్టుచుండెను. తన కోడిచేత ఎక్కువగ్రుడ్లు పెట్టించుటకుగాను ఆ ముసలిది ఎక్కువతిండి కోడికి పెట్టుట ప్రారంభించెను. అంతతో కోడి మిక్కిలి బలిసి, గ్రుడ్లు పెట్టుట మానివేసెను. అప్పుడు ఆ వృద్ధురాలు, అయ్యో, లేనికంటికి మందువేయగా ఉన్నకన్ను ఊడిపోయెను అనెడి సామెత నిజము అయినది. ఎప్పుడును అసంతృప్తి తగదు అని నిశ్చయించుకొనెను.

43. పక్షులు, మృగములు, గబ్బిలము.

ఒకప్పుడు పక్షులకును, మృగములకును యుద్ధము జరిగెను. అప్పుడు గబ్బిలము ఏ పక్షములోను చేరక, యుద్ధము చూచుచుండెను. మొదట మృగములు గెల్చినవి. ఆ సమయమున గబ్బిలము మృగములయొద్దకు వెళ్ళి, తన పండ్లు చూపి, వానితో స్నేహము చేసికొనెను. పిదప మృగములు ఓడిపోయి పక్షులు జయించినవి. అప్పుడు గబ్బిలము తన రెక్కలను చూపి పక్షులతో మైత్రి చేసికొనెను. కొంతకాలమునకు పక్షులును, మృగములును స్నేహభావముతో ఉండుటకు సమాధానము చేసికొనెను. అప్పుడు గబ్బిలముయొక్క నిజస్థితి తెలిసి ఉభయులును దానిని తఱిమివేసిరి. ఈ కారణమువలన గబ్బిలము పగలంతయు దాగియుండి, రాత్రివేళలందు సంచరించుచుండును.

44. దిక్కు లేనిది, నేత్రరోగము.

ఒక దిక్కులేనిదానికి కన్నులు కనబడనందున ఒక వైద్యునకు కన్నులు కుదురుటకు ఇరువదిరూపాయలు ఇచ్చుటకు ఒప్పుకొనెను. ఆ వైద్యుడు మందు వేయుటకు వచ్చునప్పు

డెల్లను ఇంటిలో సామానులను కొన్నిటిని ఎత్తుకొనిపోవుచుండెను. కన్నులు కుదిరినవెనుక వైద్యుడు రూపాయలను అడిగెను. "నేను ఇయ్యజాలను" అని దిక్కులేనిది చెప్పెను. అప్పుడు వైద్యుడు ఫిర్యాదు చేసెను. న్యాయాధిపతి పేదరాలిని పిలిపించి అడుగగా "నా కన్నులు కుదిరినట్లు నాకు కొంచెము కూడ తెలియదు. పూర్వము నా యింటిలో ఎన్నో వస్తువులు కనబడుచుండెడివి. ఇప్పుడు అవియేవియు కనబడుటలేదు" అని బీదది చెప్పెను. ఈ మాటలు విని, న్యాయాధిపతి చికిత్సకుని దూషించి, పంపివేసెను.

45. ఒక సింహము, ఒక ఒంటె.

ఒకానొక వనములో ఒక సింహము వసించుచుండెను. దానికి నక్కయు, కాకియు, పులియు, మంత్రులు. ఒకనాడు వారికి ఒక ఒంటె గనబడెను. అది తనవారినుండి తప్పివచ్చినందున దుఃఖించుచుండెను. దానిని వారు సింహముచెంతకు తీసికొనిపోయి, అభయము ఇప్పించి, సుఖముగ ఉండుము అని పలికిరి.

కొన్నాళ్లకు సింహమునకు శరీరస్వాస్థ్యము తప్పెను. అది తన ఆహారమును సంపాదించుకొనలేకపోయెను. ఇట్టిస్థితి

లో ఒంటెకు చేటు కూర్పదలచి, ఆ మంత్రులు ముగ్గురును ముందుగా సింహాముతో మాటలాడి, ఒక ఉపాయమును పన్నినవి. అవి ఒంటెను కూడబెట్టుకొని సింహాము దగ్గఱకు పోయినవి. కాకి సింహామును చూచి, "అడవిలో ఎంత వెదకినను ఆహారము దొరకలేదు. నేను జీవించి, ప్రయోజనము లేదు. నన్ను భక్షింపుడు." అనెను. సింహాము అందులకు ఇష్టపడలేదు. నక్కయు కాకిచెప్పినట్లే చెప్పెను. పులియు అట్లే పలికెను. వీనికిని సింహాము సమ్మతింపలేదు. దీనిని చూచుచున్న ఒంటె తన్ను చంపి తినుమని కేసరితో పలికెను. అది పలికియు పలుకకమునుపే సింహాము దానిమీదికి ఉఱికి, దానిని చంపి తినివేసెను.

46. ఒకబోయవాడు, చిలుక.

ఒక చెట్టు తొఱ్ఱలో ఒక చిలుక కాపురముండి, దానిలో పిల్లలనుపెట్టి, పొదుగుచుండెను. ఒక బోయవాడు ఆపిల్లలను పట్టుకొనిపోయి అమ్ముచు, జీవించుచుండెను. ఒకనాడు చిలుక బోయవానిని చూచి, "అయ్యా! నాపిల్లలవలన నీకు ఏమి జీవనము జరుగును? నీవు ధనవంతుడవు అగు ఉపాయము చెప్పెదను." అనెను. అప్పుడు బోయవాడు దానిని తెలుపుము అని కోరెను. అప్పుడు చిలుక వానితో, ఆమఱ్ఱి

చెట్టు తొఱ్ఱలో ఒక రత్నహారము కలదు. నిన్న ఒక కాకి దానిని తెచ్చి తొఱ్ఱలో వేసినది." అని పలికెను. ఈసంగతికి బోయవాడు చాల సంతోషించి, మఱ్ఱిచెట్టు ఎక్కి, దాని తొఱ్ఱలో చేయిపెట్టెను. అప్పుడు లోపల ఉండిన త్రాచు వానిని కఱచెను. దానివిషము శిరస్సునకు ఎక్కి, వాడు చనిపోయెను.

47. సింహము, చిట్టెలుక.

ఒకనాటి మధ్యాహ్నము తనగుహలో ఒక సింగము నిదురించుచు ఉండగా, ఒకచిట్టెలుక పరుగెత్తిపోవుచు, సింహమును తాకెను. అప్పుడు మృగేంద్రము మేలుకొని,దానిని పట్టుకొనెను. అప్పుడు చిట్టెలుక గజగజ వణకుచు, "స్వామీ! నేను తెలియక చేసిన తప్పును క్షమింపుము. మీకు ఆపద సమయమునందు నేను పనికివత్తును' అనెను. అందుకు మృగరాజు, "ఓసీ! నీవా నాఆపదకు పనికివచ్చుదానవు? ఇప్పుడు క్షమించి విడిచిపెట్టితిని." అని మాఱుపలికెను.

మఱియొక దినమున ఆసింహము ఒక వేటకాడు వేసిన ఉరిలో తగులుకొని, దుఃఖించుచుండెను. ఆసమయమునకు

చిట్టెలుక వచ్చి, దాని ఉరి(త్రాళ్ళు కొఱికి, పార్యతులను రక్షించెను. అల్పులవలనను గొప్పవారి ఆపదలు తప్పగలవు.

48. దొంగలకు పంచాంగపు బ్రాహ్మణుడు తోడు.

ఒక గ్రామములోని దొంగలు కన్నము వేయుటకు మునుపు ఆయూరి పంచాంగపు బ్రాహ్మణునిచేత ముహూర్త ము పెట్టించుకొనుచుండిరి. ఒకనాడు దొంగతనమునకు వెళ్ళు నపుడు ఆ బ్రాహ్మణుడుకూడ వారితో వెడలెను. వారు ఒక మధ్వాచార్యునిఇంటిలో కన్నము వేసిరి. ఆనాడు ఏకాదశి. మ ఱునాడు ద్వాదశికనుక వేకువఝామున వంటచేసికొనుటకు కావలసినవస్తువులు వంటగదిలోనుండెను. దొంగలు అన్నిగదు లలో ప్రవేశించి, దొరకినసొమ్మును జాగ్రత్తపఱచుకొని, వంట గదిలోనికివచ్చిరి. వంటఅయినదనియు, భోజనముచేసి పోవున ము అనియు బంచాంగపువిప్రుడు చెప్పి, దేవుని నైవేద్యము నకు గంట వాయించెను. అప్పుడు ఇంటివారు అందఱును లేచి, నాలుగువైపులకును పాఱిపోవుచున్న దొంగలను, పం చాంగపు బ్రాహ్మణుని పట్టుకొని, పోలీసువారికి ఒప్పగించిరి.

49. పిల్లలు, కప్పలు.

ఒక పాఠశాలలోని పిల్లలు కొందఱు ఒక చెఱువు గట్టుమీఁద కూర్చుండి, ప్రతిసాయంకాలము చెఱువులోని కప్పలమీఁద ఱాలు రువ్వుచుండిరి. ఒకనాఁడు వారు ఱాలు రువ్వుచుండఁగా, ఒక కప్ప నీటిపైకి వచ్చి, ఇట్లు చెప్పెను. "బాలకులారా! మేము బలహీనులము. మామీఁద ఱాళ్ళు విసరుట మీకు సంతోషముగ ఉండును కాని, మాకు ఎంత బాధ కలుఁగుచున్నదో మీకు తెలియునా? మీ ఆటవలన మా ప్రాణములు పోవుచున్నవి. జీవులను బాధపెట్టుట మానిన పక్షమున మీరు స్థిరమగు కీర్తిని సంపాదింతురు" అనెను. ఆనాఁడు మొదలు ఆ బాలురు అందఱును బుద్ధి తెచ్చుకొని, కప్పలమీఁద బండలను రువ్వుట మానివేసిరి.

50. రూపాయకు రెండు చెప్పుదెబ్బలు.

ఒక సాహేబు ఒక కోమటిఅంగడికి పోయి ఒక రూపాయ గోధుమలు ఇమ్మని అడిగెను. ఆ వైశ్యుఁడు ఏదో లెక్క చూచుకొనుచుండెను. అప్పుడు సాహేబుకు కోపము వచ్చి, చెప్పువుచ్చుకొని, కోమటిని ఒక దెబ్బ కొట్టెను

కోమటి మేజిస్ట్రేటుతో ఫిర్యాదుచేసెను. ఆయన విచారణ చేసి సాహేబునకు ఒక అర్థరూపాయ జుల్మానా వేసి, దానిని సెట్టికి ఇమ్మనెను. సాహేబు తనజేబు తడవి చూచుకొని, త్వరగా సెట్టి దగ్గఱకుపోయి ఇంకొక చెప్పుదెబ్బకొట్టి ఒక రూపాయను ఇచ్చెను. అట్లు కొట్టుటకు కారణమును న్యాయాధిపతి అడుగగా "నాయొద్ద చిల్లర లేదు. అర్థరూపాయకు ఒక చెప్పుదెబ్బ మీరు ఏర్పఱచినది కదా? కనుక మఱియొక దెబ్బకొట్టి ఒక రూపాయను ఇచ్చితిని" అని పలికెను.

51. ఒకపులి, బ్రాహ్మణుడు.

ఒక ముసలిపులి ఒక చెఱువునగ్గఱ కూర్చుండి ఆ త్రోవనుపోవు ఒక విప్రుని చూచి "ఓ బ్రాహ్మణుడా! నాకు ముసలితనము వచ్చినది. రేపో మఱునాడో నేను చనిపోవుదును. నేను మరణించులోపల ఒక బ్రాహ్మణునికి సువర్ణదానము చేయవలెనని కోరిక కలదు. దైవసాహాయ్యమున నీవు నాకు కనబడితివి. నీవు చాలా మంచివాడవుగ నున్నావు. నీకు దానముచేసినయెడల నాకు తప్పక స్వర్గము దొరకును.

కాబట్టి నీవు ఈ చెఱువులో స్నానముచేసి రమ్మని అనెను. అందుకు అతడు "నీవు మనుష్యులను భక్షించుదానవు. నీ చెంత వచ్చుటకే భయమగుచున్నది అని బదులు పలికెను. అప్పుడు ఆ వ్యాఘ్రము ఒక బంగారు కడియమును చూపి "ఇదిగో! బంగారుకడియము. ఈబలహీనమైన స్థితిలో నేను ఎట్లు మనుష్యులను చంపగలను" అనెను. పేరాసగల బాపడు



చెఱువులో స్నానముచేసి విభూతి పూసికొని దానమును గ్రహించుటకు పులియొద్దకు పోయెను. ఆపులి అతనిమీదికి దుమికి అతనిని చంపి తినెను.

52. ఒక చాకలి, వాని కుక్క, గాడిద.

ఒక గ్రామములోని చాకలికి ఒకకుక్కయు, ఒకగాడిదయు ఉండెను. కుక్క యజమానుని ఇంటిని రాత్రులందు దొంగలు రాకుండ కాపాడుచుండెను. గాడిద, వాని బట్టలను మోయుచు, వానికి సేవ చేయుచుండెను.

ఒకనాటి రాత్రి కుక్కయు, గాడిదయు దొడ్డిలో ఉండగా ఒక దొంగ దొడ్డిలోనికి వచ్చెను. అప్పుడు ఖరము శునకముతో, దొంగ వచ్చినాడు. లేచి మొఱుగుము, అనెను. అందుకు కుక్క, నాపని నాకు తెలియును. నీవు నాకు చెప్ప వలసిన పని లేదు! అని బదులు పలికెను. గార్దభమునకు కోపము వచ్చి, కుక్కను చూచి, నీపని నేను చేసెదను అని చెప్పి, గట్టిగా ఓండ్రపెట్టెను.

గాడిద అఱుపునకు చాకలి మేలుకొని, విసుగు చెంది, ఒక కఱ్ఱతో గాడిదను బాదెను. ఇంతలో దొంగ పాఱిపోయెను.

53. ఒక భేరి, ఇద్దఱు మూఢులు.

ఒక భేరీ వాయింప బడుచుండగా ఇద్దఱు మూఢులు విని భేరీలోపలను ఎవడో కూర్చుండి, శబ్దము చేయుచున్నాడు అని తలచిరి. ఆభేరీని వాద్యగాడు ఒకచోట ఉంచి దాహము కొఱకుపోగా మూఢులు ఇద్దఱును భేరీసమీపమునకు వచ్చి రెండువైపులను పరీక్షింప మొదలుపెట్టిరి. ఒకవైపున ఉండిన తోలును ఒకడు పగులతీసి లోనికి తనచేతిని దూర్చెను. తన రెండవవైపున ఉండినతోలును రెండవవాడు పగులగొట్టి లోనికి తనచేతిని దూర్చెను. వారు ఒకరిచేతని ఒకరుపట్టుకొని లోపలనున్నవాడు దొరికినాడు అని అఱచుచుండగా, వాద్య గాడువచ్చి, భేరీని పగులగొట్టినందులకు ఇద్దఱికి దవుడలు వాయించి పంపెను.

54. ఒక పాండ్యరాజు, కోమట్లు.

ఒకనాడు పాండ్యదేశపురాజు ఒకక్రొత్త వెండిగంగా శమును చేయించి, తన దేశములోని కోమట్లను అందఱిని ఒక్కొక్క చెంబువంతున పాలు తెచ్చిపోయుడు అని ఉత్తరువుచేసెను. "నేను చెంబెడు నీళ్ళనుపోసినయెడల అందఱు తెచ్చి

పోయుపాలలో భేదము కనబడదు" అని ప్రతి వైశ్యుడును తలచి, ఎవరినీటిని వారు ఇతరులకు తెలియక గంగాళములో పోసి పోయిరి. రాజుగారు ప్రొద్దు ఎక్కి చూడగా గంగాళము నిండుగ నీరుఉండెను. అప్పుడు రాజునకు ఆగ్రహము కలిగి, కోమట్లను పిలిపించి, వారిని ఎందులకు శిక్షింపకూడదో అడిగెను. అప్పుడు వారు చేతులను జోడించి, "మహాప్రభూ! మాకు ఏవిధమైన చెడ్డఉద్దేశము లేదు. మీగంగాళము ఎన్ని చెంబులు నీళ్ళుపట్టునో మొదట కనుగొనుటకు ఇట్లుచేసితిమి. దానికొలత మాకు ఇప్పుడు తెలిసినది కనుక రేపటినుండి దానినిండుగ పాలు తెచ్చిపోయుట మావిధి అని నమ్ముఁడు" అని పలికి తప్పించుకొనిరి.

55. దొంగ, మంగలము.

ఒకనాడు ఒక దొంగ ఒక ఇంటికి కన్నము వేసెను. ఆఇల్లు ఒకదరిద్రునిది. దొంగకు ఒక మంగలము, దానిలో వేలపిండి తప్ప ఏదియు కనబడలేదు. అతడు వేలపిండి తీసికొనిపోవుటకు నిశ్చయించి, తన కండువాను నేలమీద పఱచి మంగలమును తెచ్చుటకుపోయెను. ఇంతలో ఇంటియజమానురాలు మేలుకొని, ఆకండువానుతీసి దాచెను. దొంగ నట్టింటి

వెన్నెలపొడను ఉత్తరీయముగ భావించి, దానిమీద కులపిండిని పోసి, మూటకట్టుటకు ప్రయత్నించెను. అప్పుడు ఆమె, "అన్నా! నీబావమీద దయకలిగి ఒకకండువాను నీవు ఇచ్చితివి. నేనుకూడ చలికి చాల బాధపడుచున్నాను. నాకు ఒక దుప్పటి ఇచ్చిపొమ్ము." అని బ్రతిమాలెను. ఇంటివారు మేల్కొని ఉన్నందున భయపడి, ఆతస్కరుడు కాలికి బుద్ధి చెప్పెను.

56. మూడు మందులు.

ఒక గ్రామములో ఒక ధనవంతుడు కలడు. అతనికి ఇద్దరు పుత్రులు. వారికి ఏవిధమగు కొఱతయు లేదు. ఒకనాడు ఆధనికుడు ఒక గృహస్థుని యింటికి పోవలసివచ్చెను. అతడు లోపలికి పోవునప్పటికి అతని కుమాళ్లు అల్యూమినియము కంచములు పెట్టుకొని, చోడి అంబలిని జుఱ్ఱుచుండిరి. ఆ పిల్లలు చక్కని శరీరము కలవారై ఆరోగ్యముతో నవనవ లాడుచుండిరి. వారినిచూచి ఆశ్చర్యపడుచు, ఆ లక్షాధికారి అతనితో ఇట్లు అనెను. "నీబిడ్డలను చూడగా నాకు మిక్కిలి సంతోషమగుచున్నది. నాకొమాళ్లను భూమిమీద అడుగు పెట్టనీయక సేవకులు త్రిప్పుచుందురు. అమృతమువంటి ఆహారమును వారికి పెట్టించుచుందును. ఎట్టిజాగ్రత్తపడినను, వారు

దినదినము ఏదో రోగముచే బాధపడుచుందురు. వైద్యుడు ఇంటికి రానిదినము ఉండదు. నీబిడ్డలకు నీవు ఏమందును ఇచ్చెదవో నాకుదయచేసి తెలుపుము'' అనెను. అందుకుఆగృహస్థుడునవ్వుచు ఈలాగుపలికెను. మాయొద్ద బిడ్డల ఆహారసంబంధమగు మందులు మూడు కలవు. అవి ఏవి అనగా, 1. కరకర ఆకలి అగునప్పుడే అన్నముపెట్టుట. 2. భోజన సమయము లందే భోజనముపెట్టుట. 3. చిఱుతిండ్లను పెట్టకుండుట. ఈమాటలు విని, తానుకూడ ఈపద్ధతిని అవలంబించెద నని చెప్పి ధనికుడు వెడలిపోయెను.

57. ఒక నక్క, కోళ్లు.

ఒక ఇంటిలో కోళ్లు అన్నియు రాత్రిపూటపంజరములో ఉండుట ఒక నక్కచూచి, పంజరమును ఎత్తలేక, దానివెలుపలకూర్చుండి, కోళ్ళతో ఇట్లుఅనెను. "నేనుచెప్పునది సావధానముగ వినుడు. రేపటినుండి లోకములోని జీవజంతువులు అన్నియు వైరమునువిడిచిపెట్టి,ఒద్దికతో ఉండవలసినట్లు తీర్మానము అయినది. కాబట్టి మీరు వెలుపలకు వచ్చినయెడల మనము అందఱము సుఖముగ కాలముగడుపుదము." ఇంతలో ఒక ముసలికోడి, "ఈసంగతిని నీవు మాకు చెప్పినందు

లకు కృతజ్ఞులము. కొంతసేపు నిద్రపోయి లేచినపిమ్మట నీమాటకు బదులు చెప్పుదుము. నీవు ఇచ్చట కూర్చుండిన కావలికుక్కలు నిన్ను చంపునేమో." అనెను. కుక్కలు అను మాట వినగానే నక్క దౌడుతీసి పరుగెత్తిపోయెను.

58. దొంగ, మడిబట్ట.

ఒక గృహస్థుని దొడ్డిలో ఒక కొబ్బరిచెట్టు ఉండెను. ఒక దొంగ ప్రతిరాత్రి ఆ చెట్టు ఎక్కి, కొన్ని కాయలు ఎత్తుకొనిపోవుచుండెను. ఏమిచేయునది తోచక, గృహస్థునిభార్య మగనితో, "ఈ రాత్రి మనము ఇద్దఱము మేలుకొనియుండి, దొంగను పట్టుకొందము" అనెను. అప్పుడు భర్త, "అట్లుకాదు. నాకు ఒక క్రొత్తఊహ తోచినది. నా మడిబట్టను చెట్టునకు కట్టుదము. దొంగ బ్రాహ్మణేతరుడు కనుక నా మడిబట్టను ముట్టుకొనడు. అప్పుడు మన కాయలు మనకు దక్కును' అనెను. అతని భార్య ఈ యుపాయమునకు చాల సంతోషించెను.

వారు అనుకొనినప్రకారము చెట్టుకు మడిబట్టను కట్టి సుఖముగ నిద్రపోయిరి. తెల్లవాఱి చూచునప్పటికి మడిబ

ట్టయు, కాయలును మాయమై ఉండెను. దంపతులు మిగుల దుఃఖించిరి.

59. రామకృష్ణుడు, గూనిచాకలి.

ఒకనాడు రామకృష్ణుడు రాజుగారిని పరిహాసము చేయగా వారు నౌకరులను పిలిపించి, ఏనుగుచే రామకృష్ణుని త్రొక్కించుడని సెల విచ్చిరి. వారు అతనిని ఊరి బయటికి తోడ్కొనిపోయి, అచ్చట ఒక పల్లము త్రవ్వి, దానిలో రామకృష్ణుని కంఠమువఱకు పూడ్చివేసి, ఇభమును తెచ్చుటకు వెళ్ళిరి. ఇంతలో ఒకగూనిచాకలి, ఆ త్రోవను పోవుచు, రామకృష్ణుని చూచి, ఎవరు నిన్ను ఇట్లు పూడ్చిపెట్టిరి, అని అడిగెను. అప్పుడు రామకృష్ణుడు ఇట్లు చెప్పెను. "నాకు అనేక సంవత్సరములుగా గూనుకలదు, ఇట్లు పూడ్చి యుంచిన కొన్నిదినములలో గూనుపోవును అని చెప్పిరి. నన్ను వెలుపలికి తీసిచూడుము." ఆ చాకలి రామకృష్ణుని బయటికి తీసి చూడగా గూనులేక అతడు చక్కగ నుండెను. తన్ను ఆగుంటలో పూడ్చిపెట్టుమని రజకుడు కోరగా రామకృష్ణుడు అట్లు చేసెను. చాకలితో సాయంకాలము వఱకు గుంటలో ఉండుమని చెప్పి, వానిమూటను భుజముమీఁద వేసికొని, రాజుగారి

సముఖమునకు రామకృష్ణుడు వచ్చెను. రాజు ఆశ్చర్యపడి, ఎట్లు తప్పించుకొని వచ్చితివి అని ప్రశ్నించెను. జరిగినది యావత్తు తెలుపగా రాయలవారు రామకృష్ణుని తెలివికి మెచ్చుకొని, అతని తప్పును క్షమించిరి.

60. కడుపు, అవయవములు.

ఒకప్పుడు అవయవములు అన్నియు కడుపుతో తగవులాడి, తమపనులను మానివేసెను. కొన్నాళ్ళలో కాలుసేతులు సన్నగిలి, ఎండిన తోటకూర కాడలవలె వడలిపోయెను. కన్నులు గుంటలుపడెను. చెవులకు వినుశక్తి తగ్గెను. నోరు ఎండిపోయెను. దేహము కృశించెను. అప్పుడు లోపల ఉన్న బుద్ధి, అవయవములనుపిలిచి, "మీరుమాత్రము పనిచేయుచు, కడుపు ఊరక ఉండునని మీరు తలచుచున్నారు. ఇది తప్పు. మీరు తెచ్చిపెట్టు ఆహారమును కడుపు నెత్తురుగా మార్చి అవయవములకు అన్నిటికిని బలమును కలిగించుచున్నది. మీకు బలము లేనిచో, మీపనులను మీరు చేయజాలరు. కాబట్టి మీరు మీ పనులను చేసికొనుచుండుడు'' అని చెప్పెను. అప్పటినుండి అవయవములు అన్నియు తమ పనులను చేయుచు, కడుపుతో సఖ్యముగ ఉండెను.

61. బ్రాహ్మణులకు వాతలు.

కృష్ణరాయని తల్లి తన మరణకాలమునందు ఒక మామిడిపండు తెచ్చి ఇమ్మని కోరెను. ఆపండు తెచ్చి ఇచ్చు లోపల ఆమె చనిపోయెను. రాయలు పండితులను రావించి "ఏమిచేసిన తల్లికి తృప్తికలుగును?" అని అడిగెను. వారు చెప్పిన ప్రకారము బంగారు మామిడిపండ్లు చేయించి, బ్రాహ్మణులకు దానము చేసెను.

ఇది చూచి, తెనాలి రామకృష్ణుడు ఆవిప్రులను ఎల్లరను తన గృహమునకు తీసికొనిపోయి కాల్చిన గరిటెకాడతో వారికి వాతలు వేసెను. వారు గొల్లున ఏడ్చుచు రాయల వారితో చెప్పిరి. రాయలు రామకృష్ణుని పిలిపించి, "ఇది ఏమిపని?" అని ప్రశ్నించెను. అప్పుడు కృష్ణుడు "అయ్యా! నా మాతకు వాయురోగము వచ్చి వాత వేయులోపల ఆమె స్వర్గమునకు లయ్యెను. ఆమె ఆత్మకు శాంతి కలుగుటకు ఇట్లు చేసితిని" అని విన్నవించెను. రామకృష్ణుడు తనకు బుద్ధి చెప్పుచున్నాడని రాజు తలచి, తలవంచుకొనెను.

62. యుక్తిగల కోమటి.

ఒకనాడు ఒకదొంగ ఒకవైశ్యుని ఇంటిలో ప్రవేశించి, అటుకమీద దాగియుండెను. కోమటి రాత్రి భోజనముచేసి పరుండబోవునపుడు ఆదొంగ అతని కంటబడెను. అఱచినయెడల వాడు క్రిందికి ఉఱికి, తనకు అపాయము చేయును అని తలచి, ఆవైశ్యుడు తన భార్యతో, "ఇప్పుడు ఈ ఊరిలో దొంగలు ఎక్కువగ ఉన్నారు. నీ నగలను ఇటు తెమ్ము" అని చెప్పుచు, ఒకపెట్టెను తెఱచి సవరించుచున్నట్లు నటించి, "అబ్బా! తేలుకుట్టినది" అని పెద్దఅఱపు అఱచెను. ఇరుగు పొరుగువారు పరుగెత్తుకొని వచ్చి, మందులువేసి, విషము దిగినదా అని అడిగిరి. అప్పుడు వైశ్యుడు, "ఆర్యులారా! విషము దిగినదికాని, అటుకమీది దొంగ దిగను అనుచున్నాడు" అని పలికెను. తోడనే అందఱును చోరుని పట్టుకొని, గ్రామమునసబుగారికి ఒప్పగించిరి.

63. కోతి, దానినీడ.

ఒకకోతి ఒకనూతిప్రక్కను కూర్చుండి, ఒక మామిడి పండు చీకుచు, నూతిలో తొంగిచూచెను. కూపము

లోపల వేఱొక కోతి చూతఫలమును చీకుచున్నట్లు దానికి కన బడెను. ఆకోతిని బెదరించి, దానిపండునుకూడ తీసికొనుటకు నిశ్చయించి, కిచకిచమని అఱచెను. అప్పుడు దానినోటిలోని మామిడిపండు బావిలో పడిపోయెను. అప్పుడు ఆవానరము చాల దుఃఖించుచు పోయెను. దురాశవలన మునుపు ఉన్నది సైతము పోవును.

64. ఒక బంట్రోతు.

ఒక కరణముగారు తన తండ్రి తద్దినము పెట్టుచుండగా, తహాశ్శీలుదారు వద్దనుండి ఒక తురకబంట్రోతు ఒక తాఖీదు తీసికొనిపోయి, కరణమునకు ఇచ్చెను. తద్దినము ముగిసిన తర్వాత తాఖీదుకు జవాబువ్రాసి ఇచ్చి బంట్రోతుకు గారెలు, అప్పములు, క్షీరాన్నముతో అన్నము పెట్టించెను. ఆ బంట్రోతు కడుపార భోజనముచేసి, "ఈరోజ్ మీాకీ ఇంట్లో ఏమ్వోయి?" అని కరణముగారిని అడిగెను. "మా యింట్లో తద్దినము" అని కరణము చెప్పగా విని, తద్దినము అనగా ఏదో శుభకార్యము అనుకొని, ఆ బంట్రోతు "కరణము సాహేబూ, మీాకీ ఇంట్లో రోజ్ రోజ్ తద్దినమ్ వుండాల్ సామీా?" అనుచు వెడలి పోయెను.

65. ఒక పెద్దపులి, మృగములు.

ఒక అరణ్యమునందు ఒక పెద్దపులి ఉండెను. అది కన బడిన మృగములను అన్నిటిని చంపుచుండెను. ఒకనాడు ఒక వృషభము దాని కంటబడెను. దానిమీదికి ఆ వ్యాఘ్రము ఎగిరి దుమికెనుగాని, దైవాధీనమువలన గురితప్పి, అదిప్రక్క నున్న గోతిలో పడెను. గోతిలోపడిన శార్దూలమును మృగ ములు చూచి ఈ సమయమునందు దీనిని చంపకపోయిన యెడల తిరిగి ఇది బాధించును అని తలచి ఒక్కొక్క మృగము ఒక్కొక్కరాయి వంతున పులిమీద వేసినవి. వేసిన రాళ్ళ క్రింద పులిపడిపోయి మరణించెను. ఎంత బలవంతుడైనను అనేకులను విరోధులుగ చేసికొనగూడదు.

66. ఒక రజకుడు, వాని గాడిద.

ఒక గ్రామములో ఒక చాకలి ఉండెను. వానికి ఒక గాడిద కలదు. అది ముసలిదై లేచుటకు బలములేనిది అయ్యెను. అప్పుడు ఆ రజకుడు దానిమీద పులితోలుకప్పి, దానిని ప్రక్కనున్న పొలములోనికి విడిచి పెట్టెను. ఆ గాడిద ఇష్టము వచ్చినట్లు మేయుచుండగా, ఆ పొలముకాపరి దానిరీతిని

పరీక్షించి, అది పులి అగునో కాదో అను అనుమానము కలిగి, తన గార్దభమును పొలములోనికి పంపెను. అప్పుడు వ్యాఘ్రచర్మము ధరించిన గాడిద క్రొత్తగాడిదను చూడగానే ఓండ్ర పెట్టుచు, దీనియొద్దకు వచ్చిచేరెను. పొలముకాపరి తన దుడ్డుకఱ్ఱతో పులిచర్మము గల గాడిదను మోదెను.

67. ఒక బాటసారి-అతని కోతియు, మేకయు.

ఒక బాటసారి పెరుగు అన్నము మూట కట్టుకొని, అతని మేకను, కోతిని కూడతీసికొని, బయలుదేఱెను. కొంత దూరము పోవునప్పటికి ప్రొద్దు ఎక్కినందున ఒక చెఱువు సమీపముననున్న చెట్టునకు తనకోతిని, మేకను, కట్టివేసి, అన్నపుమూటను విప్పి, చెఱువులో కాలుచేతులు కడుగుకొనుటకు వెడలెను. అతడు తిరిగి వచ్చులోపల పెరుగు అన్నమును వానరము తినివేసి, తనచేతికి అంటుకొనిన పెరుగును మేకపోతునకు పూసి, ఏమియు తెలియనట్లు నిలుచుండెను. అతడు మేక మోమును చూచి, తాను తెచ్చిన ఆహారమును మేక తినివేసినదని తలచి, దానిని చేతి కఱ్ఱతో బాదెను. వివేకహీనులైనవారు న్యాయాన్యాయములను విచారింపరు.

68. ఒక నవాబు, రామాయణము.

హిందువులు రామాయణమును స్తుతించుచుండగా విని, ఒక నవాబుగారు ఒక పండితుని పిలిపించి, తన్నురామునిగ తలచి తన రామాయణమును ఆఱు నెలలో వ్రాయుమని సెలవిచ్చెను. గడువునకు రెండుమూడు దినములుండగా నవాబుగారు పండితుని పిలచి, రామాయణము ముగిసినదా అని అడిగెను. అప్పుడు పండితుడు, "నవాబుసాహెబుగారూ! నాకు ఒక చిన్నసందేహము కలదు. రాముని భార్యను రావణుడు దొంగిలించుకొని పోయినట్లు రామాయణములో వ్రాయబడి యున్నది. ఏలినవారి ప్రియురాలిని ఎవరు దొంగిలించుకొని పోయినట్లు వ్రాయవలెనో తెలుపగోరెద" అనెను. అప్పుడు నవాబుగారికి కోపము వచ్చి, "అరే, మాకీ రామాయణము వద్దు. ఇంతవఱకు వ్రాసింది చింపివేయ్" అని పలికెను.

69. వంటవాని యుక్తి.

ఒక గృహస్థుడు తన యింటికి ఒక స్నేహితుడు భోజనమునకు వచ్చుననియు, తెచ్చిన రెండు మామిడిపండ్లను ముక్కలుచేసి ఉంచమనియు తన వంటవానితో చెప్పెను.

వంటవాడు ఆపండ్లను తెలుగుచు, ఒకముక్కను రుచిచూచి, కమ్మగా ఉండుటవలన మిగిలిన ముక్కలనుకూడ తినివేసెను. గృహస్థుడు వచ్చి ముక్కలు తఱిగియుంచితివా అని అడిగెను. అందుకు వంటవాడు ఒక మొద్దుకత్తిని తన యజమానుని చేతికిచ్చి, దానితో చెక్కు తీయుటకే రాలేదు అని పలికెను. గృహస్థుడు దానిని నూఱుచుండగా, వాకిటికి పోయి, స్నేహితునితో, "మీ చెవులు కోసి పంపుటకు ప్రయత్నము జరుగుచున్నది. కత్తినినూఱు నాయజమానుని చూడుము. పాపము! మీరేల ఇచ్చటికి వచ్చితిరి?" అని చెప్పెను. చెప్పిన మాటలను నమ్మి స్నేహితుడు పరుగెత్తి పోవ నారంభించెను. "మీ స్నేహితుడు పండ్లను రెంటిని తీసికొని పోవుచున్నాడు" అని వంటవాడు యజమానునితో ఫిర్యాదు చేసెను. ఇంటియాతడు పరుగెత్తి పోవువానిని తఱుముచు, "ఒక్క పండిచ్చి పొమ్మను అభిప్రాయముతో ఒక్కటి, ఒక్కటి" అని అఱచుచు వెంబడించెను. ఒక్కచెవి మాత్రము కోయుదు ననుచున్నాడని తలచి అతడు మఱింత పరుగెత్తెను. గృహస్థుడు పరుగెత్తలేక మరలి వచ్చెను.

70. పీనుగుల పిచ్చయ్య.

శవపురము అను గ్రామమునందు పీనుగులను మోయించు వృత్తివలన జీవించు విప్రుడు ఒకడు గలడు. అతని పేరు పీనుగుల పిచ్చయ్య. చావులు ఎప్పుడు మూడునా అని అతడు కనిపెట్టుకొని యుండును. మరణము కలుగగానే అచ్చటికి పోయి, శవమును మోయుటకు నలుగురు చాల రనియు, బుజములు మార్చుకొనుటకు మఱి నలుగురు కావలె ననియు, త్రోవ దూరముగానున్నదనియు, శవము భారమైనదనియు, ఒక్కొక్కనికి ఎనిమిదిరూపాయలు ఇయ్యవలసినదనియు, జాలి తలపక చెప్పుచుండును. బ్రాహ్మణులు అందఱును పిచ్చయ్య వశవఱచుకొని యుండుటవలన చేయునది లేక, అతడు అడిగినది ఇచ్చుచుండిరి. ఒకనాడు గ్రామాధికారి తల్లి కాలధర్మము నొందెను. పిచ్చయ్యను పిలిచి, వాహకులను ఏర్పాటు చేయు మనిరి. పదిమంది వాహకులు లేనిది జరగదనియు, ఒక్కొక్కనికి పది రూపాయలు ఇయ్యవలసినదనియు నొక్కివక్కాణించెను. మామూలు ఎనిమిదిరూపాయలు తీసికొనుచు, పది అడుగుట విపరీతముగ నున్నదని గ్రామాధికారి అనెను. అందుకు పిచ్చయ్య ఇట్లు జవాబు చెప్పెను. “ఇదివఱకు పదిమంది వైద్యులు మన గ్రామములో ఉండిరి. వారి పుణ్యమున మాకు దినమునకు నాలుగయిదు గిరాకులు దొరకుచుండెను. ఇప్పుడు ఒక్కడే వైద్యుడు. దినమునకు ఒక్క శవము

దొరకుట దుస్తరముగ నున్నది. అది కాక ఇది మీతో మొదటి ఖాతా. మఱియొక తడవ కొంచెము తగ్గించెదను కాని, ప్రస్తుతము అడిగినది ఇచ్చివేయవలెను." అప్పుడు గ్రామాధికారి "ఇక మాయింటను ఇట్టి ప్రమేయము రావలదు. నీతో బేరము అక్కరలేదు" అని చెప్పి, నూఱు రూపాయలను ఇచ్చి, శవమును మోయించుకొని పోయెను.

71. ఉత్తరము వ్రాయుచుండగా తొంగి చూచుట.

ఒక ఉద్యోగస్థుడు జాబు వ్రాయుచుండగా అతని మిత్రుడు ఒకడు వ్రాయుదానిని తొంగిచూచుచుండెను. ఎన్నిపర్యాయములు పొమ్మని చెప్పినను, అతడు అచ్చటనే నిలుచుండెను. ఆ ఉద్యోగస్థునికి విసుగుఎత్తి జాబులో ఇట్లు వ్రాసెను. "నేను కొన్ని రహస్యములను వ్రాయనెంచితిని గాని మూర్ఖుడు ఒకడు నాయుత్తరమును చూచుచుండుట వలన ఇప్పుడు వ్రాయనైతిని." మిత్రునికి కోపము వచ్చి, నేను మూర్ఖుడనా అని ఉద్యోగస్థుని ప్రశ్నించెను. అప్పుడు అతడు, "ఎన్నిపర్యాయములు పొమ్మని చెప్పినను పోనివానిని

మూర్ఖుడు అనుట దోషమా!" అనెను. అందులకు అతని సఖుడు సిగ్గుపడి, తలవంచుకొని, వెడలిపోయెను.

72. రెండుగాడిదల బరువు.

ఒకనాడు ఒకరాజు, అతని కొమారుడు షికారు వెళ్లుచు, తడిసిన తమ చొక్కాయలను వెనుకవచ్చు హాస్యగానిని మోసికొని రమ్మనిరి. వాడు ఆబరువును మోయజాలక కష్టపడుచుండగా, రాజుచూచి, "నీపై నొకగాడిద బరువున్నది" అనెను. అందులకు హాస్యగాడు "నాపై నొక గాడిదబరువుకాదు. రెండుగాడిదల బరువుకలదు." అనిబదులు పలికెను. రాజు హాస్యకాని యర్థమును గ్రహించి, తలవంచుకొనెను.

73. ఒకగ్రామవైద్యుడు.

ఒకానొక గ్రామవైద్యుడు తనగ్రామములోని శ్మశాన వాటికా మార్గమును బోవునపుడు ముఖమును బట్టతో కప్పుకొని పోవుచుండెను. ఆయూరి వాడొకడు దీనిని గమనించి

ముఖమును కప్పుకొనుటకు కారణమును అడిగెను. అప్పుడు వైద్యుడు ఇట్లు పలికెను. "నామందు వలననేకదా వీరందఱు మృతినొందిరి అను విషయము నామనస్సులోనికి రాగా, సిగ్గుచే ముఖము కప్పుకొనుచున్నాను." ఈ మాటలను గ్రహించిన తరువాత ఆగ్రామస్థులందఱును ఆ వైద్యుని యొద్ద ఔషధమును పుచ్చుకొనుట మానివేసిరి.

74. గురువు, శిష్యులు.

ఒక యూరిలోని గురుశిష్యులందఱు తిండిపోతులు. పప్పన్నముకొఱకు పదామడలు నడచి పోవుదురు. ప్రక్క గ్రామ మందలి సంతర్పణకు వీరువెళ్ళి, కడుపారభుజించి, తిరిగి యూరువచ్చుట కష్టమని తలచి, ఒక వీధియరుగుమీద వెల్లకిల పరుండిరి. కొంతసేపటికి గురువు నిదురలేచి, యొక శిష్యునితో "నాచెప్పులు వెదకి తెమ్ము" అనెను. ఆశిష్యుని మెడవంగక, అతడు ఆకాశమువంక జూచి, "మీపాదరక్షలు నక్షత్రమండల మధ్యమున ఎచ్చటను లేవండి" అని ప్రత్యుత్తరము ఇచ్చెను. ప్రక్క తిన్నెమీద మూల్గుచుండిన యొక శిష్యుని చూచి, ఆయింటి యజమానురాలు "అయ్యో! నాయనా! ఎంతబాధ పడుచున్నావు. నీకడుపు నొప్పికి

ఒక వాముపాచ ఇత్తునా?" అని యడిగెను. అందుకు అతడు "అమ్మా, ఒక వాముపాచకు చోటున్నయెడల కొండుపోళీలను దూర్చక పోవుదునా'?" అని బదులు పలికెను.

వీథిలో పోవువారు ఈ మాటలను విని, గురువునకు తగిన శిష్యులు దొరకిరి అని నవ్వుకొనుచు నడచిరి.

---

75. అగ్బరుపాదుషా, అతని మంత్రి.

అగ్బరుపాదుషాయొద్ద వీరబలుడు అను నొక మంత్రి గలడు. అతడు చాల చమత్కారముగ మాటలాడువాడు. ఒక సాయంతనమందు వా రిరువురును కూర్చుండి ఖర్జూరపుకాయలను దినుచుండిరి. పాదుషాగారు తాము తినిన కాయలలోని గింజలను వీరబలునిముందు ప్రోగువేయుచు, కాయలన్నియును భుజించిన పిదప, మంత్రితో "నీవు ఎంత ఆకలి కలిగియుంటివో నీ కెదుటనుండు గింజలే సాక్షి" అనెను. అప్పుడు వీరబలుడు రాజుగారిని జూచి యిట్లు పలికెను. "నాకంటె మీకు వెఱ్ఱియాకలి వేసిన ట్లున్నది. లేనియెడల ఒక్కగింజ కూడ లేకయే అన్నికాయలను మీరు భక్షించితిరి."

మఱియొకనాడు పాదుషాగారు వీరబలునితో వేడుకగ సంభాషించుచు, నా శరీరముమీద ఎచ్చట జూచినను వెంట్రుక లున్నవు నా యఱచేతిలో రోమములు లేకుండుటకు కారణ మేమి?" అని ప్రశ్నించెను. అందుకు వీరబలుడు దిగువవిధమున సమాధానము చెప్పెను. "మీ రెప్పుడును దానములు చేయుచుందురు కాన పదార్థముల ఘర్షణవలన వెంట్రుకలు మీ యఱచేతిలో లేవు." అప్పుడు అక్బరు "అట్లయినచో నీ యఱచేతిలో రోమములు ఏల లేవు?" అని యడిగెను. "తాము దాన మిచ్చు వస్తువులను మేము నిరంతరము గ్రహించుచుండుటచే మాచేతులందును రోమములు పెరుగుటలేదు" అని వీరబలుడు ప్రత్యుత్తరము నొసగెను. అప్పుడు అక్బరు "ఓహో! ఇతర రాజ్యములలోని జనుల యఱచేతులలో వెండ్రుక లుండునా?" అని ప్రశ్నింపగా, వీరబలుడు చిఱునవ్వు నవ్వుచు "మన దేశస్థుల అదృష్టమును, తమ దురదృష్టమును తలపోసికొనుచు దుఃఖముచేత చేతులు నలుపుకొనుచుండుటవలన వారి యఱచేతులలో గూడ లేవు' అని బదులు పలికెను. వీరబలుని చమత్కారమునకు చక్రవర్తి సంతసించెను.